సుదర్శన యాగం

సారంగాపూర్, జూలై8: మండలంలోని రేచపల్లి జగన్నాథ స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ఆవరణలో విద్యాప్రాప్తికి హయగ్రీవ ఇష్టి, శ్రీ సుదర్శన యాగం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

దుకాణాల ఎదుట ఫ్లెక్సీలు, ఐరన్ బోర్డులు పెట్టద్దు

జగిత్యాల, జూలై 8: జిల్లా కేంద్రంలోని దుకాణాల ఎదుట ఫ్లెక్సీలు, ఐరన్ బోర్డులు పెట్టద్దని జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్ సూచించారు. స్థానిక వ్యాపార, వాణిజ్య సముదాయాల వర్తక సంఘ భవనంలో సీఐ ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్లపై సామగ్రిని ఉంచి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని కోరారు.

పాఠశాలలో చోరీ

సారంగాపూర్, జూలై 8: అర్పల్లి చాకలివాడ ప్రైమరీ స్కూల్‌లో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సోమవారం ఉదయం టీచర్లు స్కూల్‌కు వెళ్లి చూసి పాఠశాల గది తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ట్యాబ్, చార్జర్ కేబుల్, క్రికెట్ బ్యాట్స్ తదితర రూ, 30,799 విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారని హెడ్మాస్టర్ రమేశ్ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, Marampelly Srinivas R/o. Nookapalle, Jagtial, T.G. Have changed my Surname as MARAMPALLI SRINIVAS S/o MARAMPALLI MEENAIAH.
NTK-00000

CHANGE OF NAME

★Bojja Gattu Mohan S/o Venkaiah, H.no. 3-37, (v) Ashireddypelli, (m) Chandurthi Dist Rajanna Sircilla my Surname was changed as Gattu Mohan S/o Venkaiah.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

'ప్రజావాణి'కి ప్రాధాన్యమివ్వాలి

● అధికారులకు కలెక్టర్ బీ సత్యప్రసాద్ ఆదేశాలు ● 58 దరఖాస్తుల స్వీకరణ

అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జూలై 8 : ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి పరిష్కరించాలని కలెక్టర్ బీ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పీ రాంబాబు, రఘువరన్‌తో కలిసి 58 అర్జీలను స్వీకరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో చాల మంది జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అర్జీలను ఎప్పటికప్పుడూ క్లియర్ చేయాలని నిర్దేశించారు. ఇందులో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు, మధుసూదన్, ఆనంద్ కుమార్, ఎన్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు పాల్గొన్నారు.

ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్‌ను కలెక్టర్ సత్య ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిష్కర్తలు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్, లేదా టీఎస్ఐసీ వాట్సాప్ నంబర్ 9100678543కు వివరాలు పంపించాలని సూచించారు. డిస్ట్రిక్ట్ మేనేజర్ మమత, డిస్ట్రిక్ ఇన్నోటర్ కో ఆర్డినేటర్ జలంధర్ పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్

జగిత్యాల, జూలై 8: ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ఆఫీసులో సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యా యం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించాలని సూచించారు.

గంజాయి పట్టివేత..ముగ్గురి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి,జూలై8: గంజాయి తరలిస్తున్న ఇద్దరితో పాటు విక్రేతను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మెట్‌పల్లి సర్కిల్ ఆఫీసులో సీఐ నిరంజన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ నెల 6న ఇబ్రహీంపట్నం ఠాణా పరిధిలోని మేడిపల్లి (ప) బస్టాండ్ సమీపంలో63వ జాతీయ రహదారిపై ఎస్ఐ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వా హనాలు తనిఖీ చేస్తుండగా గండిహన్మాన్ వైపు నుంచి రెండు బైక్‌లపై నలుగురు అటు వైపు వస్తున్నారు. పోలీసులు ముందు గా వస్తున్న వాహనాన్ని ఆపగా వెనుక బైక్‌పై ఉన్న ఇద్దరు గమనించి పారిపోయారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా 750 గ్రాముల గంజాయి ఉందని, పారిపోయిన ఇద్దరు కోరుట్లకు చెందిన వారని చెప్పారు. అయితే వారు మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన అజార్ వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లుగా విచారణలో వెల్లడైంది. గంజాయిని స్వాధీనం చేసుకుని మైనర్లు అయిన అజార్‌తో పాటు కోరుట్లకు చెందిన నూనె గంగులు, కరుణాకర్ అనే మరో ఇద్దరిని సోమవారం అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని జువైనల్ కోర్టుకు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి ఎస్ఐలు అనిల్‌కుమార్, చిరంజీవి, సిబ్బందిని సీఐ అభినందించారు.

జీవో 81 అమలు చేయాలని కలెక్టర్‌కు వినతి

జగిత్యాల రూరల్, జూలై 8: జీవో 81ను అమలు చేయాలని వీఆర్ఏలు సోమవారం కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం 61సంవత్సరాల్లోపు , 61 ఏండ్లు నిండిన వీఆర్ఏలుగా గుర్తించి 61సంవత్సరాలలోపు ఉన్న వారిలో 16,758మందిని రెగ్యులర్ చేసిందని, మిగిలిన 3,797 మంది వీఆర్ఏల వారసులకు కారాణ్య నియామక ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. 61 ఏండ్ల పైబడిన వీఆర్ఏల వారసుల వివరాలు సీసీఎల్ఏ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యలయాల నుంచి సేకరించి 11నెలలు గడుస్తున్నా ఉద్యోగాలివ్వలేదన్నారు. ఇందులో వీఆర్ఏ జేఏసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనుప హనుమండ్లు, ముక్కెర లక్ష్మినర్సయ్య, రాష్ట్ర నాయకులు తిరుపతి, మల్లేశ్వరి, రాజేశ్వరి, ప్రశాంత్, వెంకటేశ్, లక్ష్మీనర్సయ్య, తదితరులు ఉన్నారు.

జడ్పీ తొలి చైర్‌పర్సన్ దావ వసంతకు సన్మానం

దావ వసంతను సన్మానిస్తున్న ప్రజ్ఞా యూత్ నాయకులు

జగిత్యాల, జూలై 8 : జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతకి ప్రజ్ఞా మున్నూరు కాపు యువజన సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల పదవీ కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె నివాసంలో మర్యాదపూర్వకం గా కలిశారు. అలాగే మున్నూరు కాపు సం ఘ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కా ర్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, దావ వసంతను సత్కరించారు. ఇక్కడ నాయకులు కొక్కు గంగాధర్, ముసిపట్ల లక్ష్మీ నారాయణ, జంగిలి రవికుమార్, కొక్కు రాము లు, తిరుపురం రాంచందర్, వొడ్నాల రమేశ్, వొడ్నాల మహేశ్, గంగం ప్రవీణ్ కుమార్, పుప్పాల రాజిరెడ్డి, పుప్పాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు నెలలైనా ఆరు గ్యారెంటీలేవి?

● కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల
● లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ముత్యంపేటలో లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

మల్లాపూర్, జూలై 8: కాంగ్రెస్ సర్కారు ఏర్పడి ఏడు నెలలు దాటినా ఆరు గ్యారెంటీల అమలేది? అంటూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రశ్నించారు. సోమవారం మండలంలోని ముత్యంపేట, రాఘవపేట, నడికుడ, మొగిలిపేట, ఓబులాపూర్, సంగెం-శ్రీరాంపూర్, దాంరాజ్‌పల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి, వేంపల్లి, వెంకట్రావుపేట, రేగుంట, సాతారం, గుండంపల్లి, చిట్టాపూర్, కుస్తాపూర్, రత్నాపూర్, సిరిపూర్ గ్రామాల్లో 65 మంది లబ్ధిదారులకు రూ. 65 లక్షల పై చిలుకు విలువైన కల్యాణలక్ష్మీ చెక్కులను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగు సమయం వచ్చినా ప్రభుత్వం రైతుభరోసా కింద పెట్టుబడి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఆడ బిడ్డల పెండ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఆ ఊసే మరిచారని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కదుర్క నర్సయ్య, నాయకులు దేవ మల్లయ్య, కొమ్ముల జీవన్‌రెడ్డి, బిట్ల నరేశ్, గౌరు నాగేశ్, నత్తి నర్సయ్య, వనతడపుల నాగరాజు, ఓస రాజరెడ్డి, అలిశెట్టి రవి, పాలెపు దిలీప్, మైదాస్ శ్రీనివాస్, క్యాతం నరేశ్‌రెడ్డి, కుందేళ్ల నర్సయ్య, బొడ్డు రాజేశ్, ద్యాగ గంగారెడ్డి, ఏనుగు రాంరెడ్డి ఉన్నారు.

రైతు జన బాంధవుడు రాజశేఖరరెడ్డి

● ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 9: అన్నదాత అభ్యున్నతి కోసం జీవితాంతం పరితపించిన మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి రైతుజన బాంధవుడని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కొనియాడారు. జయంతి సందర్భంగా ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వైఎస్సార్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మంత్రివర్గంలో పని చేసే అదృష్టం దక్కిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, మాజీ వైర్మన్ గిరి నాగభూషణం, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కొత్త మోహన్, పిప్పరి అనిత ఉన్నారు.

రోళ్లవాగు ప్రాజెక్ట్ పరిశీలన..

సారంగాపూర్, జూలై8: బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ముంపు రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు ఈ ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న అటవీ భూమికి బదులుగా రెవెన్యూ భూమిని ప్రత్నామ్నాయంగా కేటాయిస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

బాధితులకు పరామర్శ ..

రాయికల్, జూలై 8: రాయికల్‌కు చెందిన ఫర్దోజ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాయికల్ దవాఖానలో చికిత్స పొందుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజారెడ్డి, తండ్రిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వెంట కాంగ్రెస్ పట్టణ, మండ లాధ్యక్షులు మ్యాకల రమేశ్, రవీందర్‌రావు, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, నేతలు బత్తిని భూమయ్య, ఎద్దండి దివాకర్ రెడ్డి, కడకుంట్ల నరేశ్, కాటిపెళ్లి రామ్‌రెడ్డి, కటకం కల్యాణ్, స్వామిరెడ్డి ఉన్నారు.

పన్ను మినహాయించాలి

కోరుట్ల, జూలై 7: కేంద్రం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని అసోసియేషన్ డివిజన్ ఆఫీసులో నిర్వహించిన పెన్షనర్ల సర్వ సభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ నెల 23న కేంద్రం లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న దృష్ట్యా ఈ డిమాండ్ చేస్తున్నా మన్నారు.

గోరింటాకు వేడుకలు

కోరుట్ల, జూలై 8: పట్టణంలోని సినారె కళాభవనంలో పద్మనాయక వెలమ మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం గోరింటాకు వేడుకలను నిర్వహించారు. మహిళలు మెహందీతో చేతులను అలంకరించుకున్నారు.

బదిలీ టీచర్‌కు సన్మానం

జగిత్యాల రూరల్, జూలై 8: బావాజిపల్లె ప్రైమరీ స్కూల్‌లో పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు రేఖకు సోమవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. జడ్పీ తొలి చైర్‌పర్సన్ దావ వసంతాసురేశ్ పాల్గొని టీచర్‌ను సన్మానించారు. వెల్దురి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శంకర్, టీచర్లు రాజశేఖర్, మౌనిక ఉన్నారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

కోరుట్ల రూరల్, జూలై 8 : మండలంలోని వెంకటాపూర్-చిన్నమెట్‌పల్లి గ్రామాల మధ్య గల రైల్వే ట్రాక్‌పై రైలు ఢీకొని ఒకరు సోమవారం మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం..కోరుట్లకు చెందిన చిట్యాల నరేశ్(31) కొన్నేళ్లుగా మతిస్థిమితం లేక తిరుగుతున్నాడు ఈ క్రమంలో రైలు ఢీకొని మృతి చెందాడు. ఎస్ఐ కిరణ్‌కుమార్ ఘటనాస్థలిని సందర్శించారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నర్సన్న సన్నిధిలో మాజీ మంత్రి ఈశ్వర్

కొప్పులను సత్కరిస్తున్న ఈవో శ్రీనివాస్

ధర్మపురి,జూలై 8: ధర్మపురి నృసింహుడి సన్నిధిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం దర్శించుకున్నారు. ప్రధాన, అనుబంధ ఆలయాల్లో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఆశీర్వదించారు. ఈవో శ్రీనివాస్ స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఇక్కడ డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, అయ్యోరి రాజేశ్‌కుమార్, ఇందారపు రామన్న ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

ధర్మపురిలో పలువురు బాధిత కుటుంబాలను కొప్పుల పరామర్శించారు. బీఆర్ఎస్ నేత కాలసాని హరిబాబు కుమారుడు రాజేందర్ మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా..ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ కు ఇటీవల మోకాలుకు శస్త్రచికిత్స జరుగగా ఆమెను పరామర్శించారు.

నిత్య కల్యాణోత్సవానికి మంగళ సూత్రాలు

ఈవోకు మంగళసూత్రాలను బహూకరిస్తున్న భక్తులు

ధర్మపురి,జూలై8: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామివా రి నిత్య కల్యాణోత్సవానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు దాదాపు రూ. 4లక్షల విలువైన మంగళసూత్రాలను కానుకగా అందజేశా రు. హైదరాబాద్‌కు చెందిన శృతప్రీతి, సునీత, సత్యవతి, సరిత, సరళ బంగారు మంగళసూత్రాలను తయా రు చేయించి సోమవారం ఆలయ ఈవో శ్రీనివాస్‌కు అందజేశారు. వీరికి స్వామివారి శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ధర్మపురి: తుమ్మెనాలలో మొక్క నాటుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి/ వెల్గటూర్, జూలై 8: ప్రతి ఒక్కరూ విరివిగా మమ్మొలు నాటాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఎండపల్లి మండలంలోని అంబారిపేట, ధర్మపురి మండలం తుమ్మెనాల, బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామాల్లో నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటడంతో పాటు సంరక్షణపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండాటి జితేందర్ రెడ్డి, నాయకులు మేర్గు మురళి, గుడా టి సందీప్‌రెడ్డి, జాడి రాజేశం, ఎంపీడీఓ రవీందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీఓ అనిల్, ఏపీఎం చంద్రకళ ధర్మపురి మండల ప్రత్యేకాధికారి చిలుముల రాంచందర్, నాయకులు దినేశ్, రాజేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వంతెనల పనులను వెంటనే పూర్తి చేయాలి

రాయికల్, జూలై 8 : రాయికల్‌లోని బతుకమ్మ వాగు, మైతాపూర్ వాగుపై నిర్మిస్తున్న బిడ్జిల అసంపూర్తి పనులను పూర్తిచేయాలని సోమవారం బీజేపీ నాయకులు బతుకమ్మ వాగు బిడ్జిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణాధ్యక్షుడు కల్లెడ ధర్మపురి మాట్లాడుతూ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫోన్ ద్వారా అధికారులు హామీ ఇవ్వగా ధర్నా విరమించి, అనంతరం ప్రజావాణిలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ధర్నాలో బీజేపీ నాయకులు కర్మ మ ల్లారెడ్డి, కుంబోజి రవి, బోడుగం శ్రీకాంత్ రెడ్డి, కో ల శంకర్, కునారపు భూమేష్, ఆశన్న, రామన్న, మోత్కూరీ శ్రీనివాస్, కటుకం కిశోర్ ఉన్నారు.

దోమల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జగిత్యాల, జూలై8 : దోమల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. మలేరియా, డెంగ్యూ, కలరా వ్యాధులపై జిల్లాస్థాయి సమన్వయ సమావేశం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివిధ శాఖల యొక్క పాత్ర, బాధ్యతల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని నిర్దేశించారు. జ్వరపీడితులకు టెస్ట్‌లు చేయించాలన్నారు.

రెండు గ్రామాల మధ్య రాకపోకలు బంద్

ఇబ్రహీంపట్నం,జూలై 8: మండలంలోని యామాపూర్-ఫకీర్‌కోండాపూర్ గ్రామాల మధ్య తాత్కాలిక రోడ్డు సోమవారం కురిసిన భారీ వర్షానికి తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగా తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండి దేవయ్య మాట్లాడుతూ అధికారులు స్పందించి వెంటనే తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసి ఇరుగ్రామాల ప్రజలకు రాకపోకలు పునరుద్ధరించాలన్నారు. అలాగే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయలన్నారు.

ఉద్యమ గాన కోకిల అవార్డుకు రాజేందర్..

రాజేందర్

జగిత్యాల రూరల్/ ధర్మపురి, జూలై 8: ప్రముఖ గాయకుడు ధర్మపురి మండలం నేరెళ్లకు చెందిన పలిగిరి రాజేందర్ ఉద్యమ గానకోకిల అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూ వ్‌మెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్, కార్యదర్శి ముక్కెర సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజేందర్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో వేలాది ప్రదర్శనలు ఇచ్చారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వందల వేదికలపై తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచారు. ఆయన ప్రతిభను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నెల 12న కరీంనగర్ ప్రెస్‌క్లబ్ వేదికగా ప్రముఖుల చేతులమీదు గా అవార్డును అందజేయనున్నట్లు పే ర్కొ న్నారు. అవార్డుకు ఎంపికైన సందర్భంగా రాజేందర్‌ను పలువురు అభినందించారు.

ఓవర్సీస్ స్కీంకు దరఖాస్తు చేసుకోండి

జగిత్యాల రూరల్, జూలై 8: విదేశాల్లో విద్యనభ్యసించే మైనార్టీ విద్యార్థులు ఓవర్సీస్ స్కీం ద్వారా స్కాలర్‌షిప్ పొందేందుకు ఆగస్టు 7లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ అధికారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఆప్లయ్ చేసిన తర్వాత పూర్తి వివరాలు, సర్టిఫికెట్లతో మైనార్టీ సంక్షేమశాఖ ఆఫీసులో అందజే యాలని సూచించారు.

మోస్తారు వర్షం

మల్లాపూర్, జూలై 8: మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున ఓ మోస్తారు వర్షం కురిసింది. వాగులు, ఓరెలు, చెరువుల్లోకి వరదనీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

పారిశుధ్య పనుల పరిశీలన

పెగడపల్లి, జూలై 8: పెగడపల్లిలో చేపట్టిన పారిశుధ్య పనులను ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందునా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదన్నారు. పంచాయతీ, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపీవో మహేందర్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కారోబార్ స్వామి ఉన్నారు.

చట్టాలపై అవగాహన

రాయికల్, జూలై 8 మండలంలోని ఇటిక్యాల ఆదర్శ స్కూల్‌లో సోమవారం షీటీం బృందం బాలికల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలపై లేదా బాలికలపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే షీ టీం నంబర్ 87126 70783లో సంప్రదించాలన్నారు. ఇందులో షీ టీం ఇన్‌చార్జి వలి బేగ్, మహిళా కానిస్టేబుల్ సౌజన్య, పూజిత, పోలీస్ కళాబృందం సభ్యులు కమల్, గడ్డం రమేశ్, హనుమంత్ ఉన్నారు.

మాజీ ఎంపీటీసీకి సన్మానం

సింధును సన్మానిస్తున్న గ్రామస్తులు

కొడిమ్యాల, జూలై 8: నల్లగొండ మాజీ ఎంపీటీసీ చీకట్ల సింధును గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను ప్రస్తుతించారు. భవిష్యత్‌లో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇక్కడ పంచాయితీ కార్యదర్శి వెంకటేశం, అంగన్‌వాడీ టీచర్లు నాగరాణి, సద్గుణశీల, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఫిల్డ్ అసిస్టెంట్ బొల్లి నీల ఉన్నారు.

మాజీ వైస్ ఎంపీపీకి..

వెల్గటూర్, జూలై 8: వెల్గటూర్ మాజీ వైస్ ఎంపీపీ, గొడిసేలపేట ఎంపీటీసీ ముస్కు కవిత-దేవేందర్‌రెడ్డి దంపతులను సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సన్మానం చేశారు. ప్రత్యేక అధికారి ఎంపీవో జక్కుల శ్రీనివాస్, కార్యదర్శి ఎండీ హఫీజ్, ఏఈఓ వినోద్ నాయకులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రేత అరెస్టు

ఇబ్రహీంపట్నం,జూలై 8: వేముల కుర్తికి చెందిన రెడ్డవేన లింగన్న అనే గుడుంబా విక్రేతను అరెస్టు చేసినట్లు ఎస్ఐ అనిల్ సోమవారం తెలిపారు. లింగన్న గ్రామంలో గుడుంబా అమ్ముతున్నాడనే పక్కా సమాచారంతో ఇంటిపై దాడి చేసి 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆయనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బస్సులు నడపాలని వినతి

మల్యాల, జూలై 8: మండలంలోని నూకపల్లి మోడల్ స్కూల్ కం జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం అదనపు బస్సులు నడపాలని జగిత్యాల డి పో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నేతలు సో